


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 26, ఏప్రిల్ 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం




# ఖమ్మంలో ఆర్.ఆర్.ఆర్

# జోష్..!

- మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ కు ర్యాలీగా వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- మద్దతు తెలిపిన వామపక్షాలు







ఖమ్మంబ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి (ఆర్ఆర్ఆర్ )నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

2 లో..

# నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

## ఎస్పీ రోహిత్ రాజు

-పార్లమెంట్ ఎన్నికల్లో అవాంచనీయ సంఘటనలు జరగకూడదు

-నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చాలి



2 లో..

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గురువారం జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం
- అందులో నాలుగేళ్ల చిన్నారి లాస్య
- ఇద్దరు మహిళలు - ముగ్గురు పురుషులు
- గోవిందాపురం ఎల్ గ్రామంలో విషాదఛాయలు

7 లో..







# చర్ల టు వరంగల్ వయా గోదావరి

-చర్ల మండలంలో యదేచ్ఛగా కలప అక్రమ రవాణా ....పట్టించుకోని అటవీశాఖ అధికారులు

-తూతూ మంత్రంగా దాడులు .....కలప స్మగ్లింగ్ లో అటవీ సిబ్బందికి వాటా ఎంత???

చర్ల, సూర్య (మేజర్ న్యూస)-అటవీ సంపద దొంగలపాలవుతోంది. విలువైన టేకు కలప అక్రమ దారిలో తరలిపోతుంది. కలప అక్రమంగా తరలించడంలో అటవీ అధికారులదే కీలక పాత్ర అనే ఆరోపణలు దండిగా వినపడుతున్నాయి. వివరాల్లోకి చర్ల మండలంలో కలప అక్రమ దందా యధేచ్ఛగా సాగుతోంది. చర్ల మండల పరిధిలోని పూసుగుప్ప, కుర్నపల్లి, సుబ్బంపేట అటవీ ప్రాంతాలను టార్గెట్ గా చేసుకున్న అక్రమార్కులు కలప స్మగ్లింగ్ కు పాల్పడుతున్నారు. ఏపుగా పెరిగిన టేకు చెట్లను విచ్చలవిడిగా నరుకుతున్నా అటవీ శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతూ చూసి చూడనట్లు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



2 లో..

# చర్ల టు వరంగల్ వయా గోదావరి



ఈ మధ్యకాలంలో మండల పరిధిలోని సుబ్బంపేట ఫారెస్ట్ బీట్ లో పదుల సంఖ్యలో టేకు చెట్లు స్మగ్లర్ల గొడ్డలి వేటుకు గురయ్యాయి. చర్ల,వెంకటాపురం ప్రధాన రహదారి పక్కనే ఈ తతంగం జరిగినా ఫారెస్ట్ సిబ్బంది చూసి చూడనట్లు ఉండడంతో వారు స్మగ్లర్లతో చేతులు కలిపారా అనే సందేహాలు సర్వత్రావ్యక్తం అవుతున్నాయి. మారుమూల అటవీ గ్రామం కుర్నపల్లి పరిసర ప్రాంతాల నుండి ట్రాక్టర్ల ద్వారా కలప అక్రమ రవాణా యదేచ్చగా సాగుతోంది. అక్కడినుండి గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలైన పెద్దిపల్లి, లింగాల, కొత్తగట్లకు టేకు కలపను చేర్చి అక్కడినుండి అర్ధరాత్రి వేళ నాటు పడవ సహాయంతో పినపాక నియోజకవర్గానికి దాటించి అక్కడినుండి వరంగల్ జిల్లాకు చేరుస్తున్నారని పక్కా సమాచారం. పెద్దిపల్లి గ్రామంలో మాజీ పంచాయతీ పాలకవర్గం అండదండలతో అనధికారికంగా నడుస్తున్న పడవలో పగలు ప్రయాణికులను అర్ధరాత్రి వేళ టేకు కలపను తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కుర్నపల్లి నుండి గత కొద్ది రోజుల క్రితం టేకు దుంగలను తరలిస్తున్న ట్రాక్టర్ ను అటవీ శాఖ అధికారులు పట్టుకొని చర్ల అటవీ శాఖ కార్యాలయానికి తీసుకువచ్చారని కానీ ఆ తర్వాత పట్టుకున్న కలప ఏమైందో తెలియ రాలేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు. అక్రమంగా రవాణా చేసే కలపను అటవీ శాఖ అధికారులు పట్టుకొని సీజ్ చేస్తే పత్రికలకు కూడా సమాచారం ఇవ్వకపోవడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు తలుపులు కిటికీలు అమర్చుకోవడానికి టేకు కలప ఎక్కడి నుండి వస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గోదావరి నది మీదుగా జరుగుతున్న కలప అక్రమ రవాణాలో అటవీ సిబ్బందికి కూడా భాగం ఉండబట్టే వారు చూసి చూడనట్లుగా ఉంటున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అటవీ ప్రాంత గ్రామాల గిరిజనులు గృహ అవసరాల కోసం కట్టెపుల్లలను ఏరుకొని మోపుగా కట్టి తీసుకు వస్తేనే వారిపై జులుం చేసే ఫారెస్ట్ సిబ్బందికి ఎంతో విలువైన టేకు కలప అక్రమంగా దాటిపోతున్నా ఎందుకు కనపడడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు కలప అక్రమ రవాణా పై దృష్టి పెట్టి విలువైన అటవీ సంపదను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..!



పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది.

**-కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో, బైకులతో ప్రదర్శన..**

నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం లోక్‌సభ స్థానానికి గాను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న రామ సహాయం రఘురాం రెడ్డి నామినేషన్‌కు అశ్వారావుపేట మండలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో పలు వాహనాల్లో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఖమ్మంకు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, నండ్ర రమేష్, అల్లాడి వెంకట రామారావు, పల్లేల రామలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, మైలవరపు నాగేశ్వరరావు, ఆలా సత్తిబాబు, తరుణ్, అశోక్, నాగ కిషోర్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

**-పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు మిశ్రా**



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు శంకరానంద్ మిశ్రా అశ్వారావుపేట చెకపోస్ట్ ను గురువారం ఆకస్మకంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో చెక్ పోస్ట్ లో తనిఖీ చేయు సిబ్బంది 24 గంటలు ఉండాలని ఏవైనా ఎన్నికలకు సంబందించిన డబ్బు, మద్యం ఇతర గిఫ్ట్ తరలించిన వెంటనే అధికారులు సీజ్ చేయాలనీ ఆదేశించారు. ఎన్నికలకు సంబందించి పోటీ చేయు అభ్యర్థులు ఖర్చులు ఎప్పటికప్పుడు జమా రిజిస్టర్ లో నమోదు చేయాలనీ స్థానిక అధికారులకు సూచించారు. అనుమతులు పొందిన వాహనాలను మాత్రమే ప్రచారానికి ఉపయోగించాలని, అనుమతులు లేకుండా అభ్యర్థులు సభలు, ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు-ఎస్పీ రోహిత్ రాజు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియజేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల బాండ్ల ద్వారా ప్రజాసంపద లూటీ చేసిన బీజేపీ

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-ఎన్నికల బాండ్ల ద్వారా ప్రజాసంపదను బీజేపీ లూటీ చేసిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి ఆరోపించారు. గురువారం సారపాక సీపీఎం కార్యాలయంలో పాపినేని సరోజిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల బాండ్లు పేరుతో దొడ్డిదారిన రూ.6566 కోట్లు బాండ్లుసేకరించిందని, ఈ డబ్బును 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి, గెలవడానికి ఉపయోగించాలని ఈ దారుణానికి ఒడిగట్టిందని,ఎన్నికల బాండ్ల వివరాల సమాచారం పూర్తిగా ఇవ్వాలని సుప్రీంకోర్టును సీపీఎం కేంద్ర కమిటీ కోరగా సుప్రీం జోక్యంతో ఈ దొంగ బాండ్ల వ్యవహారం బయటకువచ్చిందన్నారు. దేశంలో జరుగుతున్న అల్లర్లు ఆపాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఓటరుపై ఉందని, దేశసంపద మొత్తం లూటీ చేసే ఆదాని, అంబానీలకు పారిశ్రామిక ఫ్యాక్టరీలు వారికి అప్పనంగా ప్రజల సొమ్ము ఇస్తున్నారని, అందుకు ప్రజలందరూ జాగ్రత్తగా వ్యవహరించి రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయాలన్నారు. బీజేపీని ఓడించాల్సిన బాధ్యత ప్రజలతో పాటు మేధావులపై కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఎస్.అబిద, బయ్యా రాము, కనకం వెంకటేష్, గుంటక కృష్ణ, బర్ల తిరుపతయ్య, కందుకూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు..

**-ఎర్రగుంట పిహెచ్సి ని తనిఖీ చేసిన..**
**-జిల్లా అదనపు డిఎంహెచ్వో భాస్కర్ నాయక్..**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో వారి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి (భద్రాచలం) భాస్కర్ నాయక్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష చేసి, అమ్మకోసం క్లినిక్, గర్భిణీ స్త్రీల క్లినిక్ పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ప్రసవం అనంతరం స్త్రీలకు కొన్ని ప్రత్యేకమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆ సమస్యలను అమ్మ కోసం క్లినిక్లో చూపించుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు వైద్యుల సలహాల మేరకు ఔషధాలు వాడుతూ పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఔషధాల స్టోర్, రక్త పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి వేసవికాలం దృశ్య అవసరమైన ఔషధాలను స్టోర్ లో ఎప్పటికప్పుడు స్టాక్ ఉంచుకోవాలని, రక్త నమూనాలు తగు సమయంలో టీ హబ్ కొత్తగూడానికి పంపించాలని, వచ్చిన రిపోర్టును పేషెంట్లకు వెంటనే అందజేయాలన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పిహెచ్సి లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మలేరియా వల్ల జరిగే అనర్థాలు గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రియాంక, తన్మయ్, వైద్య సిబ్బంది ఎస్తర్ రాణి, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, శారారాణి, రాందాస్, ప్రసాద్, కళ్యాణ్ , సుశీల, ప్రేమలత, వాణి, జయలక్ష్మి, జ్యోతి, పుష్పరాజ్యం, హేమలత, సోనియా, దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఎదుట బైండోవర్



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-మండలంలో గతంలో నాటుసారా విక్రయాలు, తయారీచేసిన వారిని ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం ఆదేశాల మేరకు ఎస్సై అల్లూరి సీతారామరాజా గురువారం తహశీల్దార్ ముజాహిద్ ఎదుట బైండోవర్ చేశారు. మండలానికి చెందిన 10 మంది నాటుసారా తయారీ, విక్రయాల్లో ఉండటంతో అనుమానాస్పదంగా ఉన్న వారిలో 110 సీఆర్పీసీ కింద 9 మంది, 109 సీఆర్పీసీ కింద ఒకరిని మొత్తం 10 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, మరల వీరంతా నాటుసారా విక్రయాలు, తయారీ చేస్తే రూ. లక్ష జరిమానాతో పాటు ఏడాది జైలు ఉంటుందని అధికారులు వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ హలీమ్, కానిస్టేబుల్ వీరబాబు, డ్రైవర్ వెంకట్ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన 'బ్రిలియంట్' విద్యార్థి



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) - తాజాగా ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సారపాక బ్రిలియంట్ జూనియర్ కళాశాల విద్యార్థి తన ప్రతిభను చాటినట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ గురువారం తెలిపారు. జేఈఈ మెయిన్స్ లో 61శాతంతో ఆలిండియాలో 12678 ర్యాంకును సాధించి కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా సారపాకలో కీర్తిపతాకాన్ని ఎగురవేసినట్లు తెలిపారు.బ్రిలియంట్ విద్యాసంస్థలో ఆదిత్యను బీఎన్ఆర్ ప్రత్యేకంగా అభినందించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎన్ఆర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన సారపాక, భద్రాచలం వంటి ప్రాంతాల నుంచి ఎంసెట్, నీట్, మెయిన్స్ లో ర్యాంకులు సాధించడమే కాకుండా రాబోయే రోజుల్లో విజయాల్లో ముందుంటుందన్నారు. బీఎన్ ఆర్ పాటు ఆదిత్యను అభినందించిన వారిలో అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఉన్నారు.

## వైద్యాధికారి మణిదీప్ ఆధ్వర్యంలో ఘనంగా మలేరియా దినోత్సవం.. భారీ ర్యాలీ...

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- గురువారం జాతీయ మలేరియా దినోత్సవ కార్యక్రమం వైద్యాధికారి మణిదీప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలతో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వైద్యాధికారి మణిదీప్ మాట్లాడుతూ దోమ కాటు వలన వ్యాపించే మలేరియా డెంగ్యూ బోదకాలు లాంటి వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలని సిబ్బందికి తెలిపారు ఈ దిశలోనే గ్రామాలలో ఇళ్ల పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా జాగ్రత్తలు వహించాలని ప్రజలకు సిబ్బంది వివరించాలని అన్నారు రానున్న వర్షాకాలం తరుణంలో దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నామని ఆయన తెలిపారు ఎవరైనా మలేరియా డెంగ్యూ బారినపడితే మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య సూపర్వేజర్లు రామారావు, భద్రమ్మ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కంప ప్రసాద్ కుటుంబానికి ఓనర్లు, డ్రైవర్లు ఆర్థిక సహాయం అందజేత.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల మృతి చెందిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడైన కంప ప్రసాద్ కుటుంబానికి తోటి డ్రైవర్లు, ఓనర్లు కలిసి రూ 61, 500 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకోబు షావలి మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపజేసి ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లందు సింగరేణి జిఎం ఆఫీస్ కాంట్రాక్ట్ కన్వీనియన్స్ డ్రైవర్ కంప ప్రసాద్ ఇటీవలగుండెపోటుతో విధి నిర్వహణలో చనిపోయిన విషయం విధితమే. నేడు ఆయన దశ దిశ కార్యక్రమం పూసపల్లిలో జరిగింది. ప్రసాద్ తోటి డ్రైవర్లు రూ 21,500, ఓనర్లు రూ 20, 000,ప్రసాద్ ఓనరు శ్రీను రు 16,000, జెకె 5ఓసి కన్వీనియన్స్ డ్రైవర్లు గోపి ఆధ్వర్యంలో రూ 4,000, మొత్తం రూ 61,500 ప్రసాదు తల్లికి అందజేసారు. ఓనర్లు డ్రైవర్లు ఐక్యంగా ఉండి సహకరించినందుకు యూనియన్ నుండి అభినందనలు తెలిపారు.సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఇన్సూరెన్స్ వర్తించే విధంగా ముఖ్యమంత్రి హామీపై సింగరేణి కాంట్రాక్టు కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని కాంట్రాక్టు కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, కనివీనియన్స్ ఓనర్లు ఆముదాల శ్రీనివాస్,108 శ్రీనివాస్,అస్లాం శ్రీను,ఇల్లందు జిఎం ఆఫీస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు రాజేష్, రవీందర్,రమేష్ గోపి, రాజేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## రఘురామరెడ్డి నామి నేషన్ కార్యక్రమంలో పాల్గొన్న దమ్మపేట కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రఘురామిరెడ్డి పేరును పార్టీ అధిష్టానం బుధవారం వెల్లడించిన విషయం తెలిసినది ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బంధువు, రఘురామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకుల నడుమ కోలహాలంగా జరిగింది ఈ క్రమంలోనే ఖమ్మంలో జరిగిన నామినేషన్ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిమానులు పర్వతనేని ప్రసాద్,మండల యాదవ సంఘం నాయకులు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు,సుగసాని శ్రీధర్, పొంగులేటి యువసేన నాయకుడు ఎస్ కే పాషా,ఈశ్వర్ విలాస్ ప్రవీణ్,తదితరులు పాల్గొని నామినేషన్ కార్యక్రమంలో సందడి చేశారు.



# జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)** -ఇంటర్ ఫలితాలలో అఖండ విజయాన్ని అందుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ ఫలితాలలోను సత్తా చాటి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదల చేసిన ఎన్.టి.ఏ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం పట్టణానికి చెందిన. లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఐఐటీలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరైన కేలోత్ సాహితి 76.75 శాతం మార్కులతో 5756 ర్యాంకు సాధించారు అదేవిధంగా భూక్య నిహారిక 57.39 శాతం మార్కులతో9722 ర్యాంకు ను సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. కైవసం చేసుకుని ఐఐటీ సీట్లు సాధించేందుకు మార్గం సుగమం చేసుకున్నారు.జేఈఈ మెయిన్స్ లో చక్కని మార్కులు సాధించిన ఈ విద్యార్థినిలను గురువారం నాడు కళాశాలలో జరిగిన సమావేశంలో .లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో తమ లిటిల్ ఫ్లవర్స్ బాల బాలికలు తమ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారని, అలాగే జేఈఈ మెయిన్స్ లో కూడా తమ కళాశాల విద్యార్థినిలు దేశస్థాయిలోనే ఉత్తమ మార్కులు కైవసం చేసుకోవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి కారుకులైన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం కళాశాల ఆవరణలో ర్యాంకులు సాధించిన విద్యార్థినుల తల్లిదండ్రులను ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీరు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల ల విద్యార్థులు అభినందించిన భద్రాచల ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరై అత్యుత్త మ మార్కులతో ఉత్తీర్ణత సాధించి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీట్లు పొందడానికి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అభినందించారు .. ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం నుండి 35 మంది పరీక్షలు రాయగా 35 మంది క్వాలిఫై అయ్యారని 84. 5 3% శాతం వచ్చిందని, టి టి డబ్ల్యూ ఆర్ సి ఓ ఈ భద్రాచలం నుండి 33 మంది బాలికలు పరీక్షలు రాయగా 21 మంది క్వాలిఫై అయ్యారని 79. 06 పర్సంటేజ్ సాధించారని,టీటీ డబ్ల్యూ ఆర్ సి ఓ ఈ దమ్మపేట కాలేజీ నుండి 33 మంది బాలురు పరీక్ష రాయగ 17 మంది క్వాలిఫై అయ్యారని 90. 77% పర్సంటేజీ సాధించి టిటి డబ్ల్యుఆర్ సి ఓ ఈ కెన్నెర సాని నుండి బాలురు 26 మంది పరీక్షలు రాయగా 17 మంది క్వాలిఫై అయ్యారని 82 పర్సంటేల్ వచ్చిందని,ఓరాలుగా 127 మంది బాల బాలికలు పరీక్షలు రాయగా 85 మంది క్వాలిఫై అయ్యారని ఆయన తెలుపుతూ, ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు విద్యార్థిని, విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన అభినందించారు. గురుకులం కళాశాలలో చదివిన బాల, బాలికలు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీట్లు పొందడానికి మంచి మార్కు లు సాధించినందుకు సంతోషంగా ఉందని సిఓ గురుకులం ఖమ్మం రీజియన్ వెంకటేశ్వర రాజు తెలిపారు.

# ఘనంగా స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు

**-విద్యార్థుల కోలాహలం - సందడే సందడి**
**- అలరించిన అద్భుత నృత్యాలు-**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ నారాయణ పాఠశాలలో ఈ చాంప్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ పూరేటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే .శ్రీనివాస బాబు, చీఫ్ ఇంజనీర్, టీఎస్ జెన్ కో, ఈ చాంప్స్ ఖమ్మం కోఆర్డినేటర్ వినోద లక్ష్మి పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో అతిథులను విశేషంగా అలరించారు.నృత్య ప్రదర్శనల అనంతరం ఈ చాంప్స్ నుంచి ఈ టెక్నో కు వెళ్తున్న 5 వ తరగతి విద్యార్థులకు స్నాతకోత్సవం సందర్భంగా విద్యార్థులు ధరించే ప్రత్యేక దుస్తులను ధరింపజేసి, మెడల్స్‌తో సత్కరించి, గ్రాడ్యుయేషన్ డిప్లొమాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కే .శ్రీనివాస బాబు, చీఫ్ ఇంజనీర్, టీఎస్ జెన్ కో మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థులు చరవాణితో కాలం గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, ఆ సమయాన్ని చదువుకు కేటాయిస్తే ఉజ్వల భవిష్యత్తు ను సాకారం చేసుకోవచ్చని, ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఉపాధ్యాయుల సహకారంతోపాటు తల్లితండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని, మంచి అలవాట్లు , చదువుతో ఏదైనా సాధించవచ్చని ప్రతి ఒక్కరు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కన్న తల్లితండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులపై చరవాణి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థులు ఎంత క్రమ శిక్షణతో ఉంటే వారి భవిష్యత్తు అంత ఉన్నతంగా ఉంటుందన్నారు. అద్భుత ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులను అభినందిస్తూ, తమ ఉపాధ్యాయ బృందం నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ చాంప్స్ ఖమ్మం కోఆర్డినేటర్ వినోద లక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని , తమ పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రతి పండుగను నిర్వహించామన్నారు. ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ 2023-24 విద్యా నివేదికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పాటలకు వారు చేసిన అద్భుత నృత్యాలు అందరినీ అమితంగా ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ , ఈ టెక్నో అకడమిక్ డీన్ రామకృష్ణ, ఇ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఏఓ శ్రీనివాస్, కళ్యాణి, నాగూర్ బీ, ఉషారాణి, స్వప్న, శ్రీలత, జాహ్నవి, కిరణ్మయి, శ్రావణి, అనూష, మల్లేష్, సుజిత్, శ్వేత, ధనలక్ష్మి, అనూష, సరిత, రేణుక ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కటకం కళావతి పార్థివ దేహానికి నివాళులర్పించిన దిండిగల రాజేందర్.



ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్).- పట్టణంలోని మూడో వార్డులో నివాసం ఉంటున్న సీనియర్ పాత్రికేయులు బత్తుల రాధాకృష్ణ అత్త కటకం కళావతి అకస్మాత్తుగా గురువారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ వ్యవస్థాపక సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ వారి స్వగృహానికి వెళ్లి కటకం కళావతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు. పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు,పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్నూరు కాపుపట్టణ అధ్యక్షులుపింగిలి నరేష్, సిటీ కేబుల్ న్యూస్ రీడర్ పగడాల చందు, అంజలి ఫోటో స్టూడియో ప్రకాష్ కొక్కు వెంకట్ తదితరులున్నారు.

## ఎంసిహెచ్ ఆసుపత్రిలో బాలింత మృతి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో వైద్యం వికటించడంతో బాలింత మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవం కోసం వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిందనీ బంధువులు ఆరోపిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం టాక్య తండా గ్రామానికి చెందిన బానోత్ చంద్ర(27) మొదటి కాన్పు ప్రసవం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాత శిశు కేంద్ర ఆస్పత్రిలో బుధవారం ఉదయం చేరింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి సుమారు 11 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. ప్రసవం అనంతరం బాలింతకు రక్తస్రావం ఆగకపోవడంతో ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. అప్పటికే రక్త స్రావం అధికంగా జరగడంతో కార్డియాక్ అరెస్టు అయి గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో చంద్ర మృతి చెందిందని వైద్యులు తెలుపుతున్నారు. బంధువులు మాత్రం ఇది వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. అయితే మాత శిశు కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్లకు సొంత ప్రైవేట్ ఆసుపత్రిలు ఉండడంతో ఇక్కడ వైద్యంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ దృష్టి తమ సొంత ఆసుపత్రులపైన కేటాయించడంతో ఇక్కడి రోగులకు సరైన వైద్యం అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే ఎంసిహెచ్ ఆసుపత్రిలో వరుస బాలింత మరణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్యురాలు లక్ష్మిసాహితీ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత సమావేశం ఏర్పాటు చేసి మలేరియా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మలేరియా నిర్మూలనకు వైద్యసిబ్బంది ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఫ్రైడే..డ్రైడే, శానిటేషన్, యాంటీ లార్వాలకు సంబంధించి వర్షాకాలంలో గ్రూప్ మీటింగుల్లో దోమతెరలవాడకం, పంచాయతీల సహకారంతో వీహెచ్ఎస్ఎన్సీ సమావేశాల ఏర్పాటు, వలస కూలీలను గుర్తించడం, జ్వరబాధితులను గుర్తించి రక్తపూతల సేకరణ, నివారణ నిర్మూలన గురించి సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో బి.జీతు, బి.సోమ్లా, నాగమణి, హెచ్ఐవో రవి, హెచ్ఎస్ రమణమూర్తి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్:**
ఇంటర్మీడియట్ బోర్డు బుదవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం అర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థులు తమసత్తా చాటి ఉత్త మ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో యు. హరిక 983/1000, సిహెచ్ .కార్తికేయ 980/1000, ఏ . యువరాజ్ 964/1000, బైపిసి లో ఎం.హసినీ 970/1000,వి. ఇందుషా 959/1000, డి.శ్రీ చరిత 956/1000 మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా మొదటి సంవత్సరం సి ఈ సి లో పి. కార్తీక్ 468/500,ఎంపీసీలో ఎస్.భువనేశ్ బాబు 453/470,బైపీసీ మొదటి సంవత్సరం లో కె. రాకేష్ 413/440, మార్కులు సాధించి నట్లు కృష్ణ వివరించారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జి టి. ఉపేందర్ లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.





## ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా విజయదుందిభి





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో స్థానిక కస్తూర్భా విద్యాలయం,జూనియర్ కళాశాలలో బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ఫలితాలు సాధించారని కస్తూర్భా బాలికల విద్యాలయం, కళాశాల ఎస్ఓ కమలవాహిని గురువారం తెలిపారు. సీఈసీ, ఎంపీహెచ్డబ్ల్యూ విభాగంలో బాలికలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ద్వితీయ సంవత్సరం ఎంపిహెచ్డబ్ల్యూ విభాగంలో టి. నాగలక్ష్మి 1000 మార్కులకు గాను 964 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో ద్వారక 1000 మార్కులకు గాను 873 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎంపిహెచ్డబ్ల్యూ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోను, సీఈసీ విభాగంలోను 100% పలితాలను సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషిచేసిన అధ్యాపకులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

# రాష్ట మూడో ర్యాంక్ విద్యార్థి రుచిత ను అభినందించిన

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరంలో మూడో ర్యాంక్ సాధించిన విద్యార్దిని రుచిత ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అభినందించారు. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన దోసపాటి రామయ్య-కళ్యాణి ల కుమార్తె రుచిత హైద్రాబాద్ లోని ఓ ప్రవేట్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది.ఎంపీసీ గ్రూపు లో 470 మార్కులకు గాను,466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. నేలకొండపల్లి లో 1నుంచి 6 వరకు నేలకొండపల్లిలో విద్యనభ్యసించారు.

ఈ మేరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,ఖమ్మం నగర అధ్యక్షుడు జావెద్.



ఎంపీటీసీ దోసపాటి కల్పన, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,తదితరులు ఘనంగా సన్మానించారు. మరింత పేరు సాధించాలని ప్రత్యేకంగా అభినందించారు.

# కృష్ణవేణి ఐఐటీ ,మెడికల్ అకాడమీ లో జే.ఈ.ఈ మెయిన్స్ ర్యాంకుల పంట



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
ఐఐటీ - జెఇఇ (మెయిన్స్) ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు జాతీయ కోర్సు ఐఐటీ (మెయిన్స్) ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు ఎన్. జశ్వంత్ - 66 ,డి సోనియా - 73, కే స్నేహ - 199, కే మాధవ రావు - 466, బి.సాయి కిరణ్ - 947, ఎం.నితిన్ 1083, బి రామ్ చరణ్ తేజ్ 1357, బి నితిన్ - 1922, జి - సంతోష్ 2136, ఎన్. నవదీప్- 2196 , %ఎ% సంతోష్ - 2355, ఎం. మోహిత్- 3119, ఎం ఉజ్వాలా మానస - 3899, డి.హరిత - 3982,టి. సుష్మ 4243, టి. 4441, పి రోహిత్ కుమార్ - 4479, డి.ప్రేమ్ కుమార్ 4524, డి జయశ్రీ - 5051,టి.సంతోష్ 5764, టి.సుష్మ 5818, - జే .విందు, 5835, డి - అరవింద్ 5841 ర్యాంకులు సాధించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి జెఇఇ మెయిన్స్ పోటీ పరీక్షలో అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వర రావు , కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ ఇంచార్జి ఏలూరి వంశీ కృష్ణ , ఏ ఓ నిరంజన్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# కష్టపడి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



పొదిలి పూజితను అభినందించిన టౌన్ ఎస్ఐ సంధ్య

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న పొదిలి మురళీకృష్ణ కుమార్తె పొదిలి పూజిత ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో బైపీసీ గ్రూప్ నందు 431/440 మార్కులను సాధించి ప్రతిభను కనబరిచినందుకు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య అభినందనలు తెలియజేసి సత్కరించారు. భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభను కనబరచాలన ఉన్నత స్థానాలను అధిరోహించాలని వారు సూచించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ పూజిత తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారని, ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం నగరం 52 డివిజన్ లో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కొప్పుల లక్ష్మీనరసింహారావు టూ టౌన్ ఉపాధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆధ్వర్యంలో బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కొప్పుల లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించి ఆయుష్మాన్ భారత్, మహిళలకు ఉజ్వల గ్యాస్ సిలిండర్ లు పంపిణీ, పేదలకు రేషన్ బియ్యం, రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన పథకాలు అమలు చేయడం జరిగింది మళ్లీ కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని కొప్పుల అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి మధుసూదన్ బూత్ అధ్యక్షులు ఆలేటి రవితేజ, సిరపంగి నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాజ్ పుత్ మహేందర్ సింగ్, మహిళా కార్యకర్తలు సిరికొండ కవిత, విలాసాగర్, కవిత, వనజ, యాకమ్మ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# పార్లమెంట్ ఎన్నికలకు సంబందించి ఫిర్యాదులు అందించవచ్చు

## ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ సంజయ్ గేంద్రాజ్ కోల్టే

ఖమ్మం, (సూర్య బ్యూరో): లోకసభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గానికి సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే, ఐ.ఏ.ఎస్. తెలిపారు. గురువారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఒక ప్రకటనలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఖమ్మం లోని ఆఫీసర్స్ గెస్ట్ హౌజ్ లో (ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్) అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 9346293006 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆయన తెలిపారు.



## పేరుపల్లిలో ఘనంగా గురమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి( కారేపల్లి)ఏప్రిల్ 25)మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో జరుగు తున్నటువంటి గురమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్ర మంలో గురువారం అమ్మవారి కళ్యాణం మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సింగరేణి మండల పరిధిలోని గ్రామాలు, ఇల్లందు పరిసర ప్రాంతాలలోని గ్రామాలు, గార్ల, బయ్యారం చుట్టూ ఉన్న పరిసర ప్రాంత ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం గురువారం సాయంత్రం నాడు పేరే పల్లి గ్రామంలో వాడ వాడ తిరుగుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు పాల్గొని డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో అమ్మవారి ఊరేగింపు జరిగింది. ఊరేగింపు జరుగుతున్న సమయంలో భక్తులు కుంకుమ పూజతో కొబ్బరికాయలు కొట్టి బిందెడు నీళ్లతో ఆరబోస్తూ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.కనులు విందుగా ఊరేగింపు నిర్వహించారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాలలో గురుకుల విద్యార్థునిల అత్యుత్తమ ప్రదర్శన

**-ప్రిన్సిపాల్ మైథిలి**






**టేకులపల్లి,ఏప్రిల్ 25** ఇంటర్ పరీక్ష ఫలితాలలో టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థునిలు అత్యుత్తమ ఫలితాలను సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ మైథిలి తెలియ జేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 96%, ప్రథమ సంవత్సరం 92% ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం 100% ప్రథమ సంవత్సరం 95% విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని ప్రిన్సిపల్ మైథిలి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కే. సాత్విక 960 /1000, బైపిసి గ్రూపులో బి. శ్రావణి 946/1000, ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.స్పందన 459/470 ,బైపిసి గ్రూపులో డి.హర్షిత 435/440 మార్కులు సాధించారని అలాగే ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం ఏ.అంజలి 941/1000 ప్రథమ సంవత్సరం డి.వెన్నెల 460/500 మార్కులు సాధించారన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మైథిలి మాట్లాడుతూ.. ఈ విజయానికి విద్యార్థుల కృషి ,అధ్యాపక బృందం అంకిత భావం గొప్పదని కొనియాడారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## జెఇఇ ఓపెన్ కేటగిరీ ర్యాంకులతో న్యూవిజన్ ప్రభంజనం


న్యూవిజన్ కాలేజ్

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్.**

జెఇఇ మెయిన్స్ ఫలితాలలో న్యూవిజన్ కాలేజ్ ఓపెన్ కేటగిరీలో కొప్పుల వర్షిత్ 395,గనిపిశెట్టి మహస్వి 732,గాదె శ్రీరాం 1039,రుశిథర్ రెడ్డి సింగిరెడ్డి 1128,బొడా ప్రభంజనం జాదవ్ 2182, డి.మురళి కృష్ణ 2717 వ ర్యాంకులతో న్యూవిజన్ కలికిరాయి గా నిలిచిందని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.కె.ప్రసాద్ తెలిపారు.జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీ ఫలితాలలో బొడా ప్రభంజన్ జాదవ్ 8,కొప్పుల వర్షిత్ 46, నితీష్ కుమార్ 81,జి.లోకేష్ 111,గనిపిశెట్టి మహస్వి 117, గాదె శ్రీరాం 120,రుశిథర్ రెడ్డి 130,రుషిత్ పవార్ 321,డి.మురళి కృష్ణ 347,వర్షిత్ కొప్పుల 395,సాయి లేఖ 495,భుక్యా ప్రీతి 589, మహస్వి 732, యడవల్లి సుమంత్ 838,నమిత 881, స్రమిన్ 886,గాదె శ్రీరాం 1039 వ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు.వివిధ కేటగిరీలో వేయి లోపు 17 ర్యాంకులు,5 వేల లోపు 54 ర్యాంకులు సాధించారని తెలిపారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన స్టూడెంట్స్ ను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె.ప్రసాద్,డైరెక్టర్ సి.హెచ్.గోపి చంద్,అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ బ్రహ్మచారి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ర్యాంకులు


హార్వెస్ట్ కాలేజ్

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్...**

దేశ వ్యాప్తంగా ఎన్ టీఏ నిర్వహించిన జెఇఇ మెయిన్స్ సెకండ్ ఫేజ్ పరీక్షల్లో హార్వెస్ట్ స్టూడెంట్స్ జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా,ఎక్కువ సంఖ్యలో అడ్వాన్స్ ఎగ్జామ్ కు క్వాలిఫై అవ్వడం జరిగిందని హార్వెస్ట్ కాలేజ్ మేనేజ్మెంట్ తెలిపింది.వి.జస్వాంత్ జాతీయ స్థాయిలో 19వ (కేటగిరి) ర్యాంకు సాధించడం గర్వంగా ఉందన్నారు.కాలేజ్ నుంచి 160 మంది మెయిన్స్ కు హాజరవ్వగా 95 మంది అడ్వాన్స్ కు క్వాలిఫై అయినట్లు చెప్పారు.

జనరల్ విభాగంలో ఎ. జేగ్నేష్ కృష్ణ ప్రసాద్(2251),రాజ్ వర్ధన్(2666),ఎన్. అనీష్(3561),ట ీ.అభినవ్(6150),కె.ప్రణయ్ సంజన్(7668),సాయి సృజయ్(12857), కౌశిక్(13390),వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.ఆయా కేట గిరీలలో విష్ణు తేజ(989),ఎ. కార్తీక్(1180),మనోహర్ చౌహన్ (13 48),బి.ప్రశాంత్(1486), ఈశ్వర్ కీర్తన్(1515),ఎన్. తపస్వి(1702), ఆర్.అమూల్య(1745),హైన్దవి రాథోడ్(1781), శరన్ మేఘ(2637), ధీరజ్ కుమార్(2745),ప్రదీప్ రాం(2781), వి.శ్రీకాంత్(3445), వి.వేణు(3597),పావన లక్ష్మీ(3921) ర్యాంకులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని అన్నారు.ఎస్టీ కేటగిరీలో 4 వేలలోపు ఏడుగురు,ఎస్సి కేటగిరీలో 4 వేలలోపు 5గురు,ఓబీసీలో 20 వేలలోపు ఆరుగురు, పిడబ్ల్యుడి లో 5 వందలలోపు ఇద్దరు, ఈడబ్ల్యు ఎస్ లో 10 వేలలోపు 10 మంది ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు.48 మంది స్టూడెంట్స్ 90 శాతం పైగా రిజల్ట్స్ సాధించినట్లు తెలిపారు.కేతగిరీల వారిగా 4 వేలలోపు 18 మంది ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యుత్తమ ఫలితాలు సాధిం చిన స్టూడెంట్స్ ను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి అభినందించారు.

## జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్‌లో అగ్రగామిగా నిలిచిన శ్రీచైతన్య


శ్రీచైతన్య కాలేజ్

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్...**

జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్ లో శ్రీచైతన్య కాలేజ్ కు చెందిన స్టూడెంట్స్ ఓపెన్ ఆలిం డియా కేటగిరీలో శ్రీ సాత్వి క్ 364,నవదీప్ కిరణ్ 967,ఎస్.సాత్విక్ 969,శ్రీరాం తేజ 1161, అభిలాష్ 1688, సిహెచ్.సంజయ్ 1955,అల్ ఇండియా కేటగిరీలో డి.శైలజ 13 వ ర్యాంకు తో పాటుగా 29,50,54,108,109,134,204, 208,223,257, 296,304, 338, 343, 345,353,364,398,405,444,461 ,470,502, 572, 575, 585,616,626, 696,732,815,841,894,967,969,970,1031,1034 వరుస ర్యాంకులు సాధించి ఖమ్మం ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి విజయ కేతనం ఎగురవేసినట్లు శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. ఆలిండియా స్థాయిలో 99 శాతంపైన 19 మంది స్టూడెంట్స్ తో పాటు ఆలిండియా స్థాయిలో వంద లోపు 4 ర్యాంకులతో తిరుగులేని రిజల్ట్స్ సాధించినట్లు చెప్పారు.5 వందల లోపు 24 ర్యాంకులు,వేయి లోపు 37 ర్యాంకులు,2 వేలలోపు 74 ర్యాంకులు,5 వేల లోపు వంద ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.జెఇఇ అడ్వాన్స్ ఎగ్జామ్ కు 450 మంది క్వాలిఫై అయినట్లు పేర్కొన్నారు.ఒక్క ఖమ్మం శ్రీచైతన్య నుంచే 170 మంది ఎన్ ఐటి,ఐఐఐటి లో సాధించగలగడం జిల్లాకు గర్వకారణం అన్నారు.అకడమిక్ డైరెక్టర్ సాయి గీతిక, డిజిఎం చేతన్,అకడమిక్ డీన్ వర్మ తదితరులు ఉన్నారు.

## జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్‌లో రేజోనెన్స్‌కు అల్ ఇండియా 7వ ర్యాంకు


రేజోనెన్స్ కాలేజ్

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్.**

దేశ వ్యాప్తంగా నిర్వహి ంచిన జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్ లో రేజోనెన్స్ కాలేజ్ స్టూడెంట్ జె.శ్రీకాంత్ అల్ ఇండియా 7 వ ర్యాంకు సాధించినట్లు కాలేజ్ డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్ర కుమార్,కె. శ్రీధర్ రావు తెలిపారు. పరీక్ష విధానం లో మార్పు చోటుచేసుకున్నప్పటికి తమ కాలేజ్ స్టూడెంట్స్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాం కులు సాధించడం జరిగిందన్నారు. షేక్.అసిఫ్(442), బి.భరత్(540), పి.వంశీ(719),ఎ. జీవన్ కుమార్( 1116), కె.త్రిశాంక్(1162), బి.కిరణ్ కుమార్ రెడ్డి( 1880), డి.రిశిక్(2608),రాజ్ కుమార్( 2901),ఎం. రాజేష్ సుశాంత్(3004), బి.అరుణ్ కుమార్( 3061), బి.వీర వర్ధన్(6555), బి.వినాయక్(6805), కె.హర్ష వర్ధన్(7555), వి.విగ్నేష్(7618), ఎ. దినేష్( 9905), అంకుష్ వర్మ(10769), కె.యస్వంత్( 123 47), డి.శ్రవిష్ట(13710) వంటి ఉత్తమ ర్యాంకు లతో పాటుగా వంద మందికి పైగా జెఇఇ అడ్వాన్స్ కు క్వాలిఫై అయినట్లు చెప్పారు.ఉత్తమ ర్యాంకులు సాధిం చిన స్టూడెంట్స్ ను డైరెక్టర్స్ అభినం దించారు. ఈ ప్రిన్సిపల్ సతీష్,భాస్కర్ రెడ్డి,శాంతి పాల్గొన్నారు.

## కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం... ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం

### అందులో నాలుగేళ్ల చిన్నారి లాస్య
### ఇద్దరు మహిళలు - ముగ్గురు పురుషులు
### గోవిందాపురం ఎల్ గ్రామంలో విషాదఛాయలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
విజయవాడ లోని గుణదల మేరీ మాత చర్చి లో తన మనమరాలు మొక్కు తీర్చుకోవటానికి ఓ కుటుంబం కారులో హైదరాబాదు నుంచి విజయవాడకు బయలుదేరారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు, నలుగురు చిన్నారులు కలిసి తన యజమాని కారు నెంబర్ టిఎస్ 09 ఎఫ్ఎఫ్ 7540 లో బయలుదేరారు. వీరి కారు కోదాడ సమీపంలోనే దుర్గాపురం స్టేజి దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ, ముగ్గురు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. మృతులలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందినవారు నలుగురు కాగా, కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన మరో ఇద్దరు ఉన్నారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల రామచంద్రరావు, అతని భార్య మాణిక్యం, తనయుడు కృష్ణంరాజు, కోడలు స్వర్ణ కుమారి పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాదు వెళ్లారు. హైదరాబాదులో రామచంద్రరావు వాచ్ మెన్ గా మాణిక్యం ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు కృష్ణంరాజు, కోడలు స్వర్ణకుమారి కూడా ఇళ్లల్లో పనులు చేసుకొని జీవిస్తున్నారు. అత్త,మామ హైదరాబాదులో ఉండటంతో కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన అల్లుడు జిల్లా శ్రీకాంత్ కుమార్తె నాగమణి కుటుంబం బ్రతుకుతెరువు కోసం హైదరాబాదు వెళ్లారు. అల్లుడు శ్రీకాంత్ ప్రైవేటు వ్యక్తుల వద్ద కారు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. నాగమణి కూడా ఇళ్లల్లో ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కృష్ణంరాజుకు కౌశిక్, కార్తీక్ అను ఇద్దరు కుమారులు ఉన్నారు.




అల్లుడు జిల్లా శ్రీకాంత్ కు రెండేళ్ల లావణ్య, నాలుగేళ్ల లాస్య ఉన్నారు. వీరందరూ హైదరాబాదులోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వీరందరూ మనవరాలు లావణ్యకు చెవులకు పోగులు కుట్టించేందుకు హైదరాబాదు నుండి విజయవాడలోని గుణదలకు బయలుదేరారు. గురువారం ఐదున్నర గంటల సమయంలో కోదాడ సమీపంలోనే దుర్గాపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీ నెంబర్ టీఎస్ 05 యు సి 1389 ని కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామచంద్రరావు (45), మాణిక్యం (40), కృష్ణంరాజు (25), స్వర్ణకుమారి (23) శ్రీకాంత్ (30) చిన్నారి లాస్య (4) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాంత్ భార్య నాగమణి, చిన్న కుమార్తె లావణ్య, కృష్ణంరాజు కుమారులు కౌశిక్, కార్తీక్ గాయాల పాలయ్యారు. నాగమణి కి మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. తొలుత వీరిని కోదాడలోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగమణి పరిస్థితి అక్కడ విషమంగా ఉండటంతో ఖమ్మంలోనే కిమ్స్ ఆస్పత్రికి బంధువులు తరలించారు. కౌశిక్, కార్తీక్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు. లావణ్య కు స్వల్ప గాయాలు మాత్రమే కావటంతో ప్రాథమిక చికిత్స అనంతరం బంధువులు ఇంటికి తీసుకెళ్లారు. కౌశిక్, కార్తీక్, లావణ్య కు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణం కారు అతివేగం, డ్రైవర్ నిద్రమత్తె కారణమని కోదాడ టౌన్ సిఐ రాము తెలిపారు.






# వైభోగవేతంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామం ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ మల్లికార్జున స్వామి ఎనిమిదవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి మంత్రోచ్చరణతో ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి, దుర్గమ్మ అమ్మవారులకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక అలంకరణతో దేదీప్య మానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. సుప్రభాత సేవ, ఆలయ తోరణ అలంకరణ, గణపతి పూజ ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలతో ముక్కులు చెల్లించి స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని ఆలయ కమిటీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బానోతు జగన్, చైర్మన్ యారం వెంకటేశ్వరరావు, వేముల వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నరేంద్ర కుమార్, ఆచంటి కిషోర్, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

### టౌన్ ఏసీపీలి



**ఖమ్మం, సూర్య బ్యూరో**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రాహారం కాలనీలోని పరిసర ప్రాంతాలలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్,స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ...శాంతి భద్రతలకు భంగం కలగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి పోలీసు కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు. పోలీస్ స్టేషన్ వారిగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ మధ్యం,నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వరిస్తున్నారని పెర్కొన్నారు. కార్యక్రమంలో సిఐలు భానుప్రకాశ్, ఉదయ్ కుమార్ ,బాలకృష్ణ, రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థను ప్రారంభించిన మట్ట దయానంద్

**కల్లూరు ,సూర్య మేజర్ న్యూస్:**
ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరి ఆశయం వెనుక బలమైన కారణాలు ఉంటాయి. ఒక్కొక్కరిది ఒకో రకమైన ఆలోచన. అలాగే మండలంలోని వెన్నవల్లి గ్రామానికి చెందిన కావేటి సత్యం, నాగమణి దంపతుల కుమారుడు కావేటి రాధాకృష్ణమూర్తి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పునర్జన్మ ఇవ్వాలనే లక్ష్యంతో సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ (రి. నెం.98/2024) ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.గురువారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా స్వచ్ఛంద సేవ సంస్థ లోగో, పోస్టర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మట్టా దయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుతో నిరంతరం తల్లిదండ్రుల జ్ఞాపకాలను గుర్తుంచుకోవాలనే సంకల్పం గొప్పదని అన్నారు.ఆ జ్ఞాపకాలను పదిమందికి పంచాలనే సదుద్దేశంతో సంస్థ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా సేవలు అందించి ప్రతి ఒక్కరికి వారి తల్లిదండ్రులు గుర్తు ఉండేలా చెయ్యాలనుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో సత్యనాగ స్వచ్ఛంద సేవ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, ఎందరో అభాగ్యులకు బాసటగా నిలవాలని, సంస్థ నిర్వాహకులు కావేటి రాధాకృష్ణమూర్తి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని తద్వారా తమ తల్లిదండ్రులను నిరంతరం ప్రజల మధ్యలో జీవించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ వున్నం జ్ఞాన సుందరి( ఆంధ్ర సీతక్క), కావేటి దేవిహర్ష, చీరాల రవిచంద్, మా రత్తమ్మ సేవా సొసైటీ చైర్మన్ ఇసనపల్లి శ్రీనివాస్, అక్షిత మీడియా న్యూస్ ఛానల్ సీఈఓ నాతరి రంజిత్, మీసేవ నిర్వాహకులు కామిశెట్టి శ్రీను, గోవింద్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు






### రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ కార్పొరేటర్

**ఖమ్మం, సూర్య బ్యూరో :** నగరంలోని ఐదో డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ సలవాది వెంకన్న కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. గురువారం రాత్రి ట్యాంక్ బండి వద్ద కాంగ్రెస్ కండువా కప్పి రఘురాం రెడ్డి ఆహ్వానించారు. ఇంకా పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు బొల్లి రాములు తదితరులు ఉన్నారు.



# వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం











**ఖమ్మం, సూర్య బ్యూరో:** కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో, ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ.. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ... ఓట్లు అభ్యర్థించారు. అమ్మా..అక్కా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.. తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

### కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశం..

కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి నాయకులంతా తమ ప్రాంతాల్లో యువ న్యాయ్ పథకం గురించి వివరించి, చైతన్యం నింపి .. భారీ మెజారిటీకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బాటే ముద్దు.. మోసగాళ్ల మాట వద్దు

**సూర్య బ్యూరో/సింగరేణి మండలం**

ఎన్నికల వేళ మోసపూరిత మాటలతో అనేక పార్టీల వారు వస్తుంటారని వారిని నమ్మి మోసపోవద్దని, మోడీ దే నిఖార్సైన గ్యారంటీ అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వినోద్ రావుకు మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో వినోద్ రావు మాట్లాడుతూ– అభయహస్తం గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. గ్యారెంటీ అంటే కేవలం మోదీ ఇచ్చే గ్యారెంటీ మాత్రమేనని, అది ఖచ్చితంగా నెరవేరే గ్యారెంటీ అని తెలిపారు. దేశం సురక్షితంగా ఉంటేనే దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు సురక్షితంగా ఉంటారన్నారు. భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో మోడీ నాయకత్వంలో భారతదేశ అగ్రదేశాల సరసన చేరిందన్నారు.













### గ్యారెంటీ అంటే నరేంద్ర మోదీ గ్యారెంటీనే

### 400 సీట్లలో ఖమ్మం భాగస్వామ్యం కావాలి

### గత పాలకులు ఖమ్మం అభివృద్ధి మరిచారు

### కారేపల్లి లో వినోద్ రావు కి ఘన స్వాగతం

భారతీయ జనతా పార్టీ ఎంపీ లేకపోవడంతో ఖమ్మం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఖమ్మం ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం పరిశ్రమలకు సంబంధించిన ఒక్క సదుపాయం కూడా సరిగా లేదన్నారు. గ్రామం నుంచి దేశం వరకు అభివృద్ధి మంత్రంగా అవినీతి రహితంగా పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 సీట్లను గెలుచుకోబోతుందని, అందులో ఖమ్మం సీటును సైతం భాగస్వామ్యం చేయడానికి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేయాలని కోరారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏ గ్రామంలోకి వెళ్లిన అవకాశాలు మెండుగా ఉన్నాయని, పాలకుల దూరదృష్టి లోపంతో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. కారేపల్లి జంక్షన్ లో సైతం రైలు సమస్యలు తనకు తెలుసునని పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన వెంటనే రైలు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. భారతీయ జనతా పార్టీలోని అన్ని వర్గాలకు సముచితం స్థానం లభిస్తుందని గిరిజన మహిళలకు దేశ రాష్ట్రపతిగా అవకాశం కల్పించారన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడి ప్రజలు నష్టపోవద్దని కోరారు. ప్రజల తలలో నాలుకలా ఎప్పటికీ పనిచేస్తానని అన్నారు. అంతకుముందు బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన నివాళు లర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రతి దుకాణం తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్, వైరా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధులు కల్తీ రాంప్రసాద్, దొడ్డ అరుణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ళ బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సింగరేణి మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి ప్రదీప్, మల్లేష్, సీనియర్ నాయకులు తురక నారాయణ, నాయకులు తాళ్లూరి రాంబాబు, పోదెం రామ్మూర్తి, సుజాత, చిరునోముల రామారావు, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.











# దోమలను నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం







**మధిర, సూర్య మేజర్ న్యూస్:** దోమలు పుట్టకుండా.. కుట్టకుండా నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దామంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులు మాటూరుపేట పిహెచ్సి డాక్టర్ హెచ్ వీరబాబు, దెందుకూరు పిహెచ్సి డాక్టర్ పృధ్వీరాజ్ నాయక్ లు వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు బిదోమ తెరలు వాడండి - దోమలను నివారించండి, వేపాకు పొగ - దోమలకు సెగ, నిల్వ ఉన్న నీళ్లు, దోమల ఉత్పత్తికి పుట్టినిల్లు, ఫ్రైడే ఫ్రైడే పాటించండి - దోమలను నివారించండి అంటూబి పలు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ చేపట్టారు. మలేరియా జ్వరాలను కట్టడి చేయాలంటే మన పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవడంతోపాటు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, శరత్ బాబు, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్ రావు, గ్రామీణ, పట్టణ ప్రాంత ఆరోగ్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఐసిడిఎస్, ఐకేపీ, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏఆర్ఓ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల పరిధిలోని ముష్టికుంట్లలో గల 105, 106, 107, 108, బోనకల్ లోని 113,114,115, రావినూతల లోని 116,117,118 పోలింగ్ కేంద్రాలను ఖమ్మం ఆర్డీవో మధుర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గుంటుపల్లి గణేష్ గురువారం పరిశీలించారు. వచ్చేనెల జరగనున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో గల మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని మండల ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. విధులలో ఉన్న అధికారులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలని వారిని ఆదే ఆదేశించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేటట్లు ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. ఆయన వెంట మండల తహశీల్దార్ అనిశెట్టి పున్న%శీ% చందర్, ఎంపీడీవో లకావత్ రాజు నాయక్, గిర్దావర్-1 గుగులోతు లక్ష్మణ్, బోనకల్, ముష్టి కుంట్ల, రావినూతల పంచాయతీ కార్యదర్శులు దామల్ల కిరణ్, రఘు, జొన్నలగడ్డ అశోక్ కుమార్, పోలింగ్ కేంద్రంల యొక్క బూతులు లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థికి''మా జంక్షన్ మా మేనిఫెస్టో''..కరపత్రం అందజేస్తున్న సురేందర్ రెడ్డి

**కారేపల్లి(సింగరేణి గ్రామంలో)మా రైళ్ళు బండ్లను మాకు నడపండి..**

**కారేపల్లి(సింగరేణి)నుండి అన్ని స్టేషన్లలో ఈ రైళ్ళను ఆపాలి...**

**రైళ్ళ బండ్ల సాధనే మా లక్ష్యంగా''మా జంక్షన్ మా మేనిఫెస్టో''**

**అన్ని రైళ్ళను నడపండి -అన్ని రైలుబండ్లను స్టేషన్లో ఆపండి మహా ప్రభో!!**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 25)కారేపల్లి రైల్వే జంక్షన్.. సింగరేణి బొగ్గు గనుల తవ్వకాలకు చరిత్రలో పేరు గాంచిన గ్రామం.అలాంటి సింగరేణి(కారేపల్లి)గ్రామాన్ని మర్చిపోయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.130 సంవత్సరాలు బొగ్గు గనులకు పేరుగాంచిన చరిత్ర సింగరేణి గ్రామానిదే..అలాంటి సింగరేణి పేరుగాంచిన గ్రామాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ నాయకులు రైలు బంళ్లను ఆపలేని దుస్థితి.గతంలో అన్ని రైలు బండ్లు ఈ స్టేషన్ లో ఆగేవి.అలాంటిది ఈ సింగరేణి కారేపల్లి రైల్వే స్టేషన్లో రైలు బండ్లు ఆపకపోవడం జిల్లా ప్రజలు మండల ప్రజలు తమ బాధను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి.డోర్నకల్ నుండి కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డుకు గతంలో నడిచిన రైళ్లను కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే శాఖ ఇంతవరకు ఆ రైళ్ళను పూర్తిస్థాయిలో పునరుద్ధరించలేదు.అంతేకాదు నడుస్తున్న ఒకటి రెండు రైళ్లను కూడా కారేపల్లి రైల్వేలైన్లో గతంలో ఆగిన అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వలేదు.దీనితో గతంలో నడిచిన మా రైళ్ళను పునరుద్ధరించండి అంటూ కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్ లోని రైల్వే అధికారులు,పార్లమెంట్ సభ్యులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదు.కొత్తగా రైళ్లు ఇవ్వమని అడగడం లేదు.గతంలో నడిచిన మా రైళ్లనే మాకు నడపండి మహాప్రభో!అని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదు.ఆచర్యకరమైన విషయం ఏమిటంటే కరోనా సమయంలో దేశవ్యాప్తంగా రైళ్ళన్నింటినీ రద్దు చేసిన రైల్వేశాఖ,కరోనా మహమ్మారి ఉధృతి తగ్గిన తర్వాత దేశవ్యాప్తంగా అన్ని రైళ్ళను పునరుద్ధరించగా,గిరిజన ప్రాంతమైన డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు నడ్చే రైళ్లలో మాత్రం ఒకటి,రెండు మినహా మిగతా రైళ్లను పునరుద్ధరించక పోవడం పట్ల ఈ ప్రాంతంపై రైల్వే శాఖకు ఉన్న వివక్ష ఏమిటో స్పష్టమౌవుతుంది.అంతే కాదు కారేపల్లి రైల్వే స్టేషన్లో కరోనాకు ముందు రిజర్వేషన్ కౌంటర్ ఉండగా కరోనా తర్వాత ఆ రిజర్వేషన్ కౌంటర్ ను కూడా ఎత్తివేశారు.ఈ రైల్వేలైన్లో నిత్యం గూడ్స్ రైళ్ల ద్వారా బొగ్గు డొలమైట్ రాయిని గూడ్స్ రైళ్ల ద్వారా సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న రైల్వే శాఖ ఈ రైల్వే లైన్లోని ప్రయాణికుల సౌకర్యాలపై మాత్రం చిన్న చూపు చూస్తోంది.కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్లో నెల కొని ఉన్న సమస్యల పరిష్కారానికి రైల్వే అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఆయా ప్రాంతాలకు ప్రయాణాలు చేయడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ప్రయాణించాలంటే అవస్థలు పడుతున్నారు. ప్రజలు కోరుకునే విధంగా ప్రభుత్వాలు వారికి కావలసిన సౌకర్యంతమైన ప్రయాణాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.కాబట్టి కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్ లో రైళ్ల పునరుద్ధరణ,పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ.. పది అంశాలతో సింగరేణి(కారేపల్లి) గ్రామానికి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి "మా జంక్షన్ మా మేనిఫెస్టో"పేరుతో ఒక కరపత్రం రూపొందించారు. ప్రస్తుతం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు స్థానం నుండి గెలిచే అభ్యర్థి కారేపల్లి జంక్షన్ రైల్వేలైన్ లో రైళ్ల పునరుద్ధరణ,రైల్వే స్టేషన్లో సమస్యల పరిష్కారానికి కట్టుబడాలని డిమాండ్ చేస్తూ.. ఈ మేనిఫెస్టోను ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావుకు కరపత్రాన్ని ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులకు చేసే ఇవ్వడం జరుగుతుందని అయినా తెలిపారు.

# "గుత్తికొండ"ను అభినందించిన రాజ్యసభ ఎంపీ రేణుకాచౌదరి





**వైరా, సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నూతనంగా నియమించబడ్డ వైరాకు చెందిన గుత్తికొండ వీరబాబు ను రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గురువారం అభినందించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించి వాటి ప్రతిఫలాలు అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు అందరితో సమిష్టిగా కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల. సంతోష్, నంద్రు నాగరాజు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు,రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, దగ్గుపాటి రవి, గుడిపూడి వెంకటేష్, గున్నాల అను పాల్గొన్నారు.

# మలేరియా రహిత స్థాపనకు కృషి చేద్దాం

**మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి**

**బోనకల్‌లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యురాలు, సిబ్బంది**

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**
మలేరియా రహిత స్థాపనకు సమష్టి కృషి అవసరమని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి పేర్కొ న్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యసిబ్బంది బోనకల్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. స్రవంతి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా వ్యాపిస్తుందని మలేరియా వ్యాప్తి అభివృద్ధి చెందే విధానం, ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మలేరియా నివారణకు దోమతెరలు వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పనికిరాని పాత్రలు టైర్లు పగిలిపోయిన బకెట్లు, తొట్ల వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. చెత్తాచెదారాన్ని, మురికి కాలవలను శుభ్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ



శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, స్టాఫ్ నర్స్ భవానీ, సిబ్బంది అజార్, ఆశా కార్యకర్తలు లీలా కుమారి, గద్దె తులసీ, గంగుల విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సాంస్కృతి సాంప్రధ్యాయలను పాటించాలి

**-పాటించని వారిని షెడ్యూల్ తెగల జాబితాల నుండి తొలగించాలి**
**- వారికి రిజర్వేషన్ హక్కులను కల్పించవద్దు**
**- రాజీవ్ నగర్ గ్రామపెద్దలు**



ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయితీ, రాజీవ్ నగర్ గ్రామానికి సంబంధించి ఆదివాసీ ఆచార వ్యవహారాలను దెబ్బతీసే విధముగా అన్యమతస్థులు నిర్మిస్తున్న / ఏర్పాటు చేస్తున్న చర్చి నిర్మానములను వెంటనే నిలిపి వేయాలని గ్రామ పెద్దలు తీర్మానించారు. గురువారం జరిగిన సమావేశంలో గ్రామస్తులు, గ్రామపెద్దలు తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అన్యమతస్థులకు వారి మత పరమైన కార్యక్రమాలను రాజీవ్ నగర్ గ్రామంలో ఎటువంటి అనుమతులు లేవన్నారు. భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక చట్టాలను ననుసరించి ఆదివాసీ సాంస్కృతి సాంప్రధ్యాయలను పాటించకుండ వెళ్ళిన వారిని షెడ్యూల్ తెగల జాబితాల నుండి తొలగించి వారికి రిజర్వేషన్ హక్కులను కల్పించవద్దని సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. రాజీవ్ నగర్ గ్రామంలో తాము అనేక శాతాబ్దల నుండి వారి సాంస్కృతి సాంప్రధ్యాయలను, ఆచార వ్యవహారాలను కుల పెద్దల సూచనల మేరకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ననుసరించి జీవనము కొనసాగిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా వారి యొక్క ఆచార వ్యవహారములను దెబ్బతీసే విధముగా కొంతమంది క్రైస్తవ అన్యమతస్థులు / పాస్టర్సు కావాలని ఉద్దేశ్య పూర్వకముగా రాజీవ్ నగర్గ్రామంలో ఉన్న ఆదివాసీలను మత మార్పిడి చేయుటకు ప్రొత్సహిస్తు ఆదివాసీ జీవన వ్యవస్థను ధ్వంసం చేసే విధముగా కార్యకలాపాలను మొదలు పెట్టుట కొరకు సిద్ధమై ఉన్న క్రమములో పలుమార్లు గ్రామపెద్దలు అనగా దొర, పట్టేలు, పూజారి, వ్యాపారి, పెరాంటాలు, గ్రామస్థులు ఈ వ్యవహారములో అన్యమతస్థులకు పలుమార్లు వారి యొక్క చర్యలను నిలిపివేయవలసినదిగా కోరినప్పటికీ కూడా వారియొక్క వైఖరిలో ఎటువంటి మార్పు లేకపోవడంతో పెసా చట్టం ప్రకారం గ్రామస్థులతో కలిసి తీర్మానించినట్లు తెలిపారు. మరల అన్యమతస్థుల చర్యలు పునఃవృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత అధికారులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మడకం శ్రీను, కొంద్రు మహేష్,.కుర్సం లక్ష్మణ్, బిట్ట రమణ, కొర్స ప్రవిత్ర, కొంద్రు వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా పోలింగ్ కేంద్రాలు




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఎన్నికల అధికారుల ఆదేశానుసారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఓటర్లు ఆకట్టుకునేలా సర్వాంగ సుందరంగా రూపొందిస్తున్నామని తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహశీల్దారు ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు పోలింగ్ కేంద్రాల వద్ద పండగ వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఉన్న గోడలకు ఆకర్షితమైన రంగులు వేస్తూ ఎన్నికల అధికారులు ఆదేశించిన నినాదాలు రాస్తూ 100 శాతం ఓటింగ్ జరిగేలా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. వారి వెంట మండల పంచాయతీ రాజ్ అధికారి షేక్ సభన, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, తదితరులు ఉన్నారు.

# రైతు కూలీ ల పక్షపాతి ఏలూరి కి సీపీఎం ఘన నివాళి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు సీపీఎం పార్టీ కార్యాలయం లో ఉమ్మడి కొత్తగూడెం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన ఏలూరి లక్ష్మీనారాయణ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ముందు గా సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు పీ సోమయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం పార్టీ మండల కమిటీ నేత కూకట్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో సోమయ్య పాల్గొని మాట్లాడుతూ భూస్వాముల భూములను, పోడు భూములను గిరిజనులు,పేదలకు పంచిన మహానేత ఏలూరి అని అన్నారు. వ్యవసాయ, తునికాకు కూలి పోరాటాలు అనేక ఉద్యమాలు రూప కల్పన చేసిన మహనీయుడు అని కొనియాడారు.పార్టీ ఎక్కడ తన అవసరం ఉన్నదోఅని చెబితే అక్కడ వాలి పార్టీ నిర్మాణాన్ని చక్కబెట్టే నేత ఏలూరి అని తెలిపారు. ప్రజా సమస్యను,వ్యక్తిగత సమస్యను తన దగ్గరికి వచ్చిన ప్రతీ సమస్య పట్ల తన సమస్యగా భావించి నివృత్తి చేసేందుకు ఆలస్యం చేయకుండా కృషి చేసే నిజమైన నిబద్ధత గల నాయకుడు ఏలూరు లక్ష్మీనారాయణ అని పలువురు సిపిఎం పార్టీ నేతలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు,మునిగంటి లక్ష్మీమరియ,ఆర్ బి జే రాజు, బత్తిని సత్యనారాయణ,నల్లి నర్సయ్య,ఎం వీరయ్య,హుస్సేన్, వీరభద్రం, పాషా,వెంకన్న,కౌసల్య,భవాని,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఏపీవో విజయలక్ష్మి**



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)–ఉపాధి హామీ కూలీలు వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండలంలోని సోంపల్లి గ్రామంలో జిర్రకుంట చెరువులో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పని ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ రెండున్నర మీటర్ల వెడల్పు, రెండున్నర మీటర్ల పొడవు, అడుగు లోతు తీసిన వారికి గతంలో 272 చెల్లించే దానిని ఈ సంవత్సరం 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. కూలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం ఇంటి వద్ద నుండి త్వరగా వెళ్లి పనులు ప్రారంభించడం ద్వారా ఎండ తీవ్రత ఎక్కువ లేకుండా ఉంటుందన్నారు. కూలీలకు మంచినీటి సదుపాయంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగా ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నేడు పట్టుబడిన వాహనాల వేలం

**– ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయశ్రీ**

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం పరిధిలో వివిధ నేరాలకింద పట్టుబడిన వాహనాల వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లా అండ్ ఎక్సైజ్ అధికారి వారి సమక్షంలో రైటర్ బస్తీలో గల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వాహన వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగల వారు ఉదయం 9:00 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

# పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి

**-పిడిఎస్యు జిల్లా కోశాధికారి జె.గణేష్.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను ఏప్రిల్ 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు పిడిఎస్ జిల్లా కోశాధికారి జె గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో గురువారం కౌన్సిల్ విజయవంతనికై గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గణేష్ మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చారిత్రక అంశాలను వక్రీకరిస్తూ దళిత గిరిజన, అనగారిన, మైనారిటీ వర్గాల ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగించేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.భారతదేశాన్ని లౌకిక దేశంగా కాకుండా హిందూ మత రాజ్యాంగ మార్చేందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురాబోతున్నారని, ఈ విషయాన్ని దేశంలోని ప్రతి ఒక్క యువత ఖండించాలని కోరారు. ప్రపంచంలో ఉన్నటువంటి దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిలో పోటీ పడుతుంటే మన దేశంలో ఉన్నటువంటి బిజెపి పాలకులు మతం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించి ప్రశ్నించిన ప్రజాస్వామిక వాదులపై ఫాసిస్ట్ క్రూర రాజ్యనిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా రేపటి భవిష్యత్తు ను కాపాడుకోవడానికి విద్యార్థులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడానికి విద్యారంగ సమస్యలపై చర్చించడానికి ఏప్రిల్ 27న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని విద్యార్థి శ్రేణులను కోరారు. ఈకార్యక్రమంలో రాజు, ప్రవళిక,పూజ,నందిని,సిద్ధూ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం దేశం లో కార్మిక వర్గాన్ని దోచుకున్నది.

**-ప్రభుత్వ రంగ సంస్థలు ను ప్రవేట్ పరం చేసిన మోడీ.**

**-పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ను ఓడించాలియి-**

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-పాల్వంచ: మోడీ ప్రభుత్వం దేశం లో కార్మిక వర్గాన్ని దోచుకున్నది అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం లో ప్రతి పౌరుడికి విద్య, ఉపాధి, ఆహారం, ఆరోగ్యం, నివాసం, ఉచితంగా అందించాలి అనే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలో ఉన్నదిని ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న ప్రతి పరిశ్రమ ప్రభుత్వరంగ పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు ఏర్పాటు చేయాలి అని పోరాడిన ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920లో ఆవిర్భవించిందినీ, ఆనాటి నుంచి ఈనాటి వరకు కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ వస్తుందని అన్నారు. అనేక




పోరాటాలు వలన అన్ని రంగాలు ప్రభుత్వ రంగం లో కి రావటం వలన వేలాది పరిశ్రమలు లో ప్రభుత్వ ఉద్యోగాలు రావటం జరిగింది అని అన్నారు, కోట్ల మంది కార్మికులు ప్రభుత్వ భద్రత తో 10 ఏళ్ల క్రితం వరకు ఉద్యోగాలు చేస్తున్న నేపథ్యం లో బీజేపీ పార్టీ నేతృత్వం లో మోడీ ప్రధాని అయ్యాక దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ప్రెవేట్ పరం చెయ్యాలి అని అమ్మకాలు చెయ్యాలి అని నిర్ణయం తీసుకోని ప్రభుత్వ రంగ లో లాభాలు బాట లో ఉన్న నవరత్నాలు పేరున్న పరిశ్రమలు మొత్తం అంబానీ , అదానీ లకు కారు చౌక గా అమ్మకాలు చేసిన దుర్మార్గుడు మోడీ అని దుయ్యబట్టారు, ఈ ప్రెవేట్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగాలు లేని దుస్థితికి భారత్ ప్రజలు చూస్తున్నారు అని అన్నారు, 44 కార్మిక చట్టాలు మొత్తం మార్పులు చేసి ప్రవేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలు మార్పు చేసి కార్మికుల నడ్డి విరిచిన బీజేపీ మోడీ ప్రభుత్భం అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని, మోడీని ఓడించక పోతే కార్మికులు అందరూ ఉద్యోగాలు లేకుండా కాంట్రాక్టు కార్మికులుగా, ప్రెవేట్ ఉద్యోగులు గా జీవితం వెళ్లబుచ్చుకోవాల్సిన దృస్తుతి వస్తుంది అని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక ప్రభుత్వంని ఇంటికి పంపాలి అని ప్రతి కార్మికుడు ఉద్యోగి ప్రతి ఇంటికి వెళ్లి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలును తెలియపర్చాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు కే సారయ్య, కే జమలయ్య, జి నగేష్, ఆర్ లక్ష్మి నారాయణ, వంగ వెంకట్, మల్లికార్జన్, వీసంశెట్టి పూర్ణ చందర్ రావు, వీరాస్వామి, నజీర్, ఎండీ యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, మణి, విజయ లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న దిండిగల రాజేందర్, దేవిలాల్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలంలోని ధర్మారం తండా కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నాయక్ కుమార్తె వివాహానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ దిండి గల రాజేందర్, తెలంగాణ ఉద్యమ నాయకులు దేవీలాల్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీ న్యూస్ ఛానల్ సీనియర్ పాత్రికేయులు సంతోష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# దేశం నుండి మలేరియాను తరిమి వేయడమే మనందరి కర్తవ్యం

**- మండల వైద్యాధికారులు డాక్టర్ తనూజా, వెంకట ప్రకాష్**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-భారతదేశం నుంచి మలేరియాను తరిమి వేయడమే మనందరి ప్రధాన కర్తవ్యం అని మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, వెంకట ప్రకాష్ సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మలేరియాను నియంత్రించడానికి , అంతిమంగా నిర్మూలించడానికి ప్రజలకు అవగాహన పెంచడానికి మలేరియా పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో భారత్ ప్రభుత్వం, మలేరియా వ్యాధిని 2016 సంవత్సరం నాటి నుండి 2027 నాటికి మలేరియా వ్యాధి పూర్తిగా నిర్మూలించడం, 2030 నాటికి అంచలంచలుగా పూర్తిగా అంతం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మలేరియా సోకకుండా మండల ప్రజలు ప్రతి శు క్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ఏఎన్ఎం హెల్త్ ఆప్ అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ మలేరియా వ్యాధిని సమూలంగా అంతం అందించడానికి ప్రభుత్వ, ప్రవేట్ ఎన్జీవో శాఖల సహాయ సహకారాలతో వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శోభారాణి, ఫార్మసిస్ట్ లక్ష్మి, సూపర్వైజర్లు పద్మ, ఇమామ్, ఏఎన్ఎం పుల్లమ్మ, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.



# రఘు రామరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఖమ్మం తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ఇల్లందు సూర్య -(మేజర్ న్యూస్)-ఖమ్మం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నిర్ణయించిన రామ సహాయం రఘు రామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా గురువారం నాడు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు వాహనాల్లో బయలుదేరి వెళ్లాయి. ఉదయం 11 గంటల నుండి ఇల్లందు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఖమ్మం బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, సోనియా, రాహుల్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఖమ్మం వెళ్లారు.



# ఇంటర్ ఫలితాలలో ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం.

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ప్రభుత్వం. ప్రకటించిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ ఫలితాలలో కొత్తగూడెం కి చెందిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకుల తో ప్రభంజనాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా యస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వరదారెడ్డి మాట్లాడుతూ యస్ ఆర్ విద్యాసంస్థల పటిష్టమైన విద్యా ప్రణాళికలు, అంకితభావం గల అధ్యాపక బృందం, క్రమశిక్షణ తో కూడిన విద్యాభ్యాసం వలననే ఈ అద్భుతమైన ఫలితాలు సాదించాం అని చెప్పారు. కొత్తగూడెం బ్రాంచ్ స్థాపించిన మూడు సంవత్సరాలలోనే ఎంపీసీ విభాగం నుంచి 470 మార్కులు గాను కొట్టే నికిత 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకున్నారని,కోమల్ 466,రవ్వ లిఖిత 465,మను శ్రీ 461,హిమ మాధురి 461,సాధించారని, అలాగే బైపిసి విభాగం నుంచి నేహా ఫిర్దోస్ 440 మార్కులు గాను 437,మార్కులు సాగించి రాష్ట్రస్థాయి 2 వర్యాంకు సాధించిందని,వీరితోపాటు సాత్విక 432,మార్కులు సాధించి మెరుగైన ఫలితాలతో కళాశాలలో విజయఢంకా మోగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి కొత్తగూడెం జోనల్ ఇంచార్జ సతీష్, ప్రిన్సిపల్ మాచర్ల అశోక్ వైస్ ప్రిన్సిపల్ రాజేష్ ఖన్నా అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# టి ఏ -డి ఏ ఓటి అవర్స కు అలవెన్స్ చెల్లించాలి - సిఐటియు



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- జరగబోయే పార్లమెంటు ఎలక్షన్స్ కు సంబంధించి సింగరేణి ఉద్యోగస్తులను వినియోగించుకొనుటున వారికి టి ఏ- డి ఏ. ఓ.టి. అవర్స్ కు అలవెన్స్ చెల్లించాలని జీ.ఎం. ( పర్సనల్ ) పి.ఎం. అండ్ ఐ.ఆర్. హనుమంతరావు కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు బృందం గురువారం మెమోరాండాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కోల్ ఇండియాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోల్ ఇండియా ఉద్యోగస్తులను వినియోగించుకుంటున్న సందర్భాలలో వారికి టిఏ-డిఏ మరియు ఓ.టి. భత్యం చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అదే మాదిరిగా సింగరేణిలో కూడా పార్లమెంటు ఎలక్షన్లో వినియోగించుకుంటున్న సింగరేణి ఉద్యోగస్తులకు టి.ఏ.- డి.ఏ. మరియు ఓటి భత్యం అలవెన్స్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గాజుల రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై. వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, కూరపాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల పనులు సకాలంలో పూర్తి చేయాలి

## - ఎంపీడీవో రామకృష్ణ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు.గురువారం పిన పాక మండలంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తో కలిసి ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అలాగే పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి ఇబ్బంది లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు,ఫ్యాన్లు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మే 10వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ రెనాల్ట్, తదితరులు పాల్గొన్నారు.

# టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా రాజి రెడ్డి, కాపుకృష్ణ







కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- గోదావరిఖని లో జరిగిన రాష్ట్ర తెలంగాణ బొగ్గగని కార్మిక సంగం (బిఆర్ఎస్ అనుబంధ సంఘం) సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర తెలంగాణ బొగ్గు గని కార్మికసంగం రాష్ట్ర అధ్యక్షుడిగా మిరియాల రాజి రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కాపుకృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశం లో కార్మిక సమస్యలపై అనేక తీర్మాణాలు ఆమోదించారు . గడిచిన 21 సంవత్సరాల నుండి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ అనేక హక్కులు సాధించడం జరిగిందని , ఇక ముందు కూడా కార్మికునికి ప్రతి సమస్యపై స్పందిస్తూ కార్మికునికి ఎటువంటి ఆటంకం కలగకుండా అనే చూసుకుంటామని అన్నారు. మళ్లీ వచ్చే ఎలక్షన్ల వరకు కార్మికుని మన్ననలు పొంది రికగ్నైజ్డ్ యూనియన్ గా అవతరించే విధంగా పనిచేస్తామనిచెప్పడం జరిగింది.ఈ సమావేశానికి 11 ఏరియాలకు సంబంధించిన టీబీజీకేఎస్ కార్యకర్తలు హాజరయ్యారు .

# హరీష్ రావుకి సవాల్ అడ్వాన్స్ గా రాజీనామా చేయి

## - ఆగస్టు ఒకటో తారీకు ని రుణమాఫీ.
## - సవాల్ విసిరిన మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం.



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-మా ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు కూడా పూర్తి కాలేదు ఐదు పథకాలను పూర్తిచేసిన ఘనత మా సీఎం రేవంత్ రెడ్డి దమ్మున్న ముఖ్యమంత్రి ఈరోజు పార్లమెంటు 12 సీట్లు ఇస్తే మెడలు వంచి పనులు చేపిస్తామని ప్రజలను మభ్య పెట్టే ఓట్లు దండుకోవాలని చూస్తున్న హరీష్ రావు ఆగస్టు15 తారీకు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా అన్నారు. నేను అడుగుతున్నా మీరు ముందస్తుగా ఎమ్మెల్యేకు రాజీనామా చేస్తే ఆగస్టు ఒకటో తారీకున రుణమాఫీ ఇవ్వడానికి మా సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు. మే 13 వ తారీఖున పార్లమెంటు ఎలక్షన్ బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని సర్వేలు చెపుతున్నాయన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు ఎలక్షన్లో మా అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

# హెూంగార్డు ఆఫీసర్ ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఇల్లందు ,సూర్య (మేజర్ న్యూస్ )- ఇల్లందు యూనిట్ లో పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డ్ రమణమూర్తి ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు , సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సంతోషకరంగా గడపాలని తెలిపారు.ప్రతి రోజు వ్యాయమం అలవాటు చేసుకుని తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.



# మైనారిటీ గురుకులాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకుల పట్ల హర్షం

## -విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- బుధవారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాలోని మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటి అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇల్లందులోని మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరంలో యస్కే. హఫీజ్ కు 470మార్కులకు గాను 466, పాల్వంచలోని మైనారిటీ గురుకుల బాలికల కళాశాల ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం బి. శ్వేతకు 470కు 464, ఎండీ. హసీనా కౌసర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 963, అశ్వారావుపేటలో గల మైనారిటి బాలికల గురుకుల కళాశాల నుండి ఎల్. చేతన బైపీసీ మొదటి సంవత్సరంలో 440కు 431, ఎస్కే. హసీనా, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు 982, బూర్గంపహడ్( సారపాక) లోని బాలికల గురుకుల కళాశాల నుండి ఎస్కే. సనా హెచ్ఈసి మొదటి సంవత్సరంలో 500లకు 474, ఎస్కే. నజీమా సిఈసి మొదటి సంవత్సరంలో 500లకు 486 మార్కులు, సీఈసీ ద్వితీయ సంవత్సరం లో యస్కే. బుష్రా 1000 కు 940 సాధించడం జరిగిందని అన్నారు. కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు , బాలికలకు) కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు నేటి నుండి నుండి మే 5 వ తేదీ వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుందని , ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు (బాలురు మరియు బాలికలు) ఈరోజు ఉదయం 10.30 గంటల లోపు కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కు వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు పత్రికా ప్రకటన లో తెలిపారు . ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, తెలిపిన తేదీలు , సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కోరారు .

# రైతన్నలు భూమిలో చెత్తచెదారాన్ని కాల్చవద్దు...





కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్....

సాధారణంగా పంట కోసిన తర్వాత ప్రతీ రైతన్న కూడా అందులో ఉన్న చెత్త,చెదారాన్ని అగ్నికి ఆహుతి చేస్తున్నారు. కానీ దానివల్ల ఎన్నో అనార్థాలు ఎదురవుతాయని, రైతన్నలకు వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు తెలియజేశారు. భూమిలో సారవంతమైన సూక్ష్మజీవులు లు మరణించడంతో భూమిలో ఉన్నటువంటి గర్భవం పూర్తిస్థాయిలో దెబ్బతింటుందని ,వారు తెలిపారు .కానీ రైతన్నలు పంట కోసిన మరుక్షణం భూమిలో ఉన్నటువంటి చెత్తా చెదారాన్ని ట్రాక్టర్ సహాయంతో భూమిని మొత్తాన్ని కలయ దున్నడం వలన అట్టి భూమిలో పంట అధిక మొత్తంలో దిగుబడిన పొందవచ్చునని రైతన్నలకు వారు సూచించారు. సెక్టారుకు5 6,7, టన్నుల వరిగడ్డి వస్తుందని ,ఇట్టి చెత్తను తగులు పెట్టకుండా యూరియాతో మాగ పెట్టి అందులో ఉన్నటువంటి పోషకాహార విలువలు అధిక మొత్తంలో ఉత్పన్న మవుతాయని, అందులో నత్రజని శాతం పూర్తిగా తగ్గుతుందని , నత్రజని శాతం 25 ,అధిక నత్రజని వాడాలని, సేమితే ఖర్చువం 15 నుండి 27% వరకు పెరుగుతుందని, వారు తెలిపారు. అందులో భాగంగా ప్రతిలో ఆకులు బెరడు ఒక సెక్టార్కు వస్తుందని ఒక ఎకరం పత్తి కట్టనుండి 10 కేజీల నత్రజని 27 కేజీల ఫొటోస్ వాటికి అందించబడుతుందని కాబట్టి రైతన్నలు అగ్నికి ఆహుతి చేయవద్దని రైతన్నలకు వ్యవసాయ అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు

### -ఆప్ రాష్ట్ర యువజన ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణలో బీఆర్ఎస్ కు ఇవే చివరి ఎన్నికలు కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ని రామసహాయం రఘురామిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.బీజేపీ వాపు చూసుకుని బలుపు అనుకుంటుందని అన్నారు. అహంకారంతో ప్రజాప్రతినిధులు, నాయకులను జైలు కు పంపిస్తుందని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనలేక అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కు జిల్లాలో ఓటు తో బుద్ధి చెప్పాలని సూచించారు.కాంగ్రెస్ గెలుపు కోసం -పార్టీ తరుపున జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ లో బీజేపీ బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు.టీఆర్ఎస్ కు జిల్లాలో ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు.కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ తరఫున జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణలో బిజెపి,బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా గిరిజన యువతి

### -నామినేషన్ దాఖలు చేసిన గంగబండతండా నివాసి వినోద....

### -ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా గిరిజన యువతి

### -నామినేషన్ దాఖలు చేసిన గంగబండతండా నివాసి వినోద, -ఎందుకోసమంటే..?

కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్..

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా బంజారా బిడ్డ గురువారం నామినేషన్ దాఖలు చేసింది. గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, బంజారులకు పార్లమెంట్ లో సరైనా ప్రాతినిధ్యం లేదని, యువతకు ఉద్యోగావకాశాలు రావడం లేదని పలు సమస్యలను ప్రస్తావిస్తున్న ఆ యువతి ఖమ్మం పార్లమెంట్ సీటు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. కూసుమంచి మండలం గంగబండత ండాకు చెందిన వడ్తియా వినోద జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ప్లేయర్ గా గుర్తింపు పొందింది. క్రికెట్ ఆడుతూనే ఉన్నత చదువు చదివినా వినోద అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించింది. అయితే యువత రాజకీయాల్లోకి రావాలి, రాజకీయాల్లో రాణించాలి, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందనే ఆలోచనతో, నేటి యువతకు ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో గిరిజన



జాతి బిడ్డలకు న్యాయం జరగాలని కోరుతూ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు వడ్త్యా వినోద మీడియాకు తెలిపింది.

# మత సామరస్యానికి ప్రతీక ఈ ద్ మిలాప్

### -జే ఐ హెచ్ కేంద్ర కమిటీ సభ్యురాలు ఆయేషా సుల్తానా

భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 25 :

నేటి సంక్లిష్ట రాజకీయ సామాజిక అరాచక పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు మధ్య మత విద్వేషానికి లోను కాకుండా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి మెలుగాలని , ఉన్నత ఆశయంతో నిర్వహించే ఈద్ మిలాప్ మతసామరస్యానికి ఒక ప్రతీక వంటిదని జమాతే ఇస్లామి హింద్ సభ్యురాలు , ఆవేర్ మెంబర్ , రేడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ ఆయేషా సుల్తానా అన్నారు. జమాతే ఇస్లామీ హింద్ ( రుద్రంపూర్ ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మి లా ప్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలు , అవినీతి , అరాచకతత్వం, అమానుషకృత్యాలు , భౌతిక దాడులు సర్వసాధారణ అంశంగా పరిస్థితులు దిగజారిపోయాయని



ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఓటు బ్యాంకు కోసం పార్టీలు , పాలకులు, హిందూ బి ముస్లిం అంటూ మత దురభిమానాన్ని పెంచి , పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో అందరూ అమూల్యమైన తమ ఓటు వేసి , ప్రజాస్వామ్యం కల్పించిన హక్కును సద్వినియోగ పరుచుకోవాలని హితవు పలికారు. తమ స్వలాభం కోసం జాతి హితాన్ని బలిపెట్టే స్వార్థ రాజకీయ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశ ఔన్నత్యాన్ని , దేశ లౌకికవాదాన్ని , భిన్నత్వంలో ఏకత్వం సూత్రాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్ట్( సింగరేణి ) అర్చన , జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ బాధ్యులు ఫాతిమా నక్షత్ర సమయం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి స్లిప్పులు పంపిణీ చేయాలి

### -మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యం.యర్రయ్య

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రతీ ఓటరు కు ఇంటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులను పంపిణీ చేయాలని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బూత్ లెవల్ అధికారులు,సెక్టోరియల్ అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలింగ్ స్లిప్పుల పంపిణీ లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ ఓటరు ఇంటికి వెళ్లి స్లిప్పులు అందించే బాధ్యత బీఎల్వో లదే అని అన్నారు.ఏ ఒక్కరూ స్లిప్పు రాలేదని ఫిర్యాదులు అందినా సహించేది లేదని అన్నారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశం లో తహశీల్దార్ -గౌరీశంకర్, మండల పంచాయతీ అధికారి శివ, సెక్టోరియల్ అధికారులు మనుదరావు.ఓం ప్రకాష్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.




అనంతరం మండలంలోని ఆర్వర్లగూడెంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ బోధనకొండలో తహసిల్దార్ గౌరీ శంకరులు స్లిప్పులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.

# అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు : వాకర్స్ అభిమానం

- నామ నిధులతో గ్రౌండ్ లో వసతులు
- నామకు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్
- పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు













**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు.గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామకు వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు , కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్,పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పని సరిగా ఈ సారి కూడా నామకే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదా తకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ, భాస్కర రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ నాగేశ్వరరావు

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**









బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం రఘు నాథపాలెం మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.రాములు తండాలో నూతన వధూ వరులు భూక్యా రాజా ను దీవించగా,బద్యా తండాలో నూనావత్ మహేష్ - స్వాతి గారి తో పాటు మాలోత్ పవన్ - శైలజ లను ఆశీర్వదించారు. మంగ్య తండాలో గుగులోత్ కృపా జ్యోతి - సుమన్ లను, కోయచలకలో గొర్రె కృష్ణయ్య - రాధమ్మ కుమారుడు సతీష్ - కావేరి లను నామ గారు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, ఉప్పల వెంకట రమణ, తండాల పెద్దలు నూనావత్ పెంట్యా, నూనావత్ లకుపతి, దస్రూ, బాణోత్ లాల్ చంద్, బాణోత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రామ సహాయం నామినేషన్కు తరలి వెళ్ళిన సిపిఐ శ్రేణులు



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ( సి.పి.ఐ) బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి నామినేషన్ కు ఏదులాపురం పరిధిలోని శాఖల నుంచి సిపిఐ శ్రేణులు గురువారం తరలి వెళ్లారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డు లోని బైపాస్ చౌరస్తా నుంచి ఎర్రజెండాల రెపరెపల నడుమ ద్విచక్ర వాహనాలతో ఖమ్మం నగరంలోని నామినేషన్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల కార్యవర్గ సభ్యులు వెన్నం భాస్కర్, కొనకటి కృష్ణారెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, వెంపటి రాము, మేళ్లచెరువు గురవయ్య, రవి, దొంతగాని వెంకన్న, టేకుమట్ల శ్రీను , యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, గణపరపు ఉపేందర్, మేళ్లచెరువు సురేష్ , వల్లే బోయిన వినోద్, రెబ్బగుండ్ల గోపి, మామిడాల కిరణ్, మేళ్లచెరువు రాజేష్, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా మట్టి దందా

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ మండల పరిధిలోని సువర్ణపురం చెరువులో జోరుగా మట్టి తందా నడుస్తుంది. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.ముదిగొండ మండల పరిధిలోని సువర్ణాపురం గ్రామ చెరువు నుండి గత మూడు రోజులు చెరువు మట్టి తరలిస్తున్నారు. ప్రతిరోజు పగలు, రాత్రి తేడా లేకుండా చెరువు మట్టిని వేలాది నిప్పుల ట్రిప్పుల ట్రాక్టర్లు తరలించినట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు.ఇరిగేషన్ అధికారుల తీరు ఎలా ఉంది అంటే మాకు మామూలు ముడితే చాలు ఎన్ని ట్రిప్పులైనా ఎంతైనా ఎప్పుడైనా తరలించుకోవచ్చు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు చెరువుల వైపు కన్నెత్తి చూడడం లేదు మట్టి మాఫియా ఏది చెపితే వాటికే అధికారులు తలాడిస్తున్నట్టు తెలుస్తుంది. మట్టి మాఫియా కనుసైగల్లో ఇరిగేషన్ అధికారులు నడుచుకుంటుంటే ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.తుంగలోతుకి మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.మట్టి తోలుతున్న ఎవరు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి





## -ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామా

**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్**

కన్నతల్లి అంటే నాకు ఎంత ఇష్టమో, ఖమ్మం జిల్లా ప్రజలు కూడా అంతే ఇష్టమని,ఈ జిల్లాలో పుట్టిన రైతు బిడ్డను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైనా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.కూసుమంచి మండలం పాలేరు బీ వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన కూసుమంచి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడుతూ,. ప్రతి ఒక్క కార్యకర్త ఇంటికి తిరిగి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ఎండగట్టి , తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదలను, బడుగు బలహీన వర్గాలకు వర్గాల వారిని తమ ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని , ఈఅన్నారు.కూసుమంచి ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను, తుంగలో తొక్కి,ప్రాజెక్టులు, నిధులు , హక్కులను కాపాడాలంటే బి ఆర్ ఎస్ ఎంపీ లను గెలిపించి పార్లమెంట్ కు పంపాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని, ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా అందరు సమన్వయంతో ముందుకు కదిలి తన విజయానికి కష్టపడాలని తెలిపారు.కార్యకర్తల పైన కేసులు పెడితే ఖబర్దార్ అన్నారు.ఎన్ని కష్టాలైనా కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకుంటాం భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటలను పరిశీలించి, రైతుకు భరోసా కల్పించామన్నారు.రైతు , పేదల వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు .పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేయడానికి స్థానిక నాయకులే కరువయ్యారని అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా హైదరాబాద్ లో కూర్చున్న వ్యక్తి ని గడీ నుంచి ఖమ్మం తీసుకువచ్చి పోటీ చేయిస్తున్నారని తెలిపారు .ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండగా ఉంటూ రాజకీయాలు చేస్తున్న రైతు బిడ్డ నామా నాగేశ్వరరావు కావాలో, గడీల దొర కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. 1996లోనే తన తండ్రి పేరుతో నామ ట్రస్ట్ పెట్టి ప్రజల దాహార్తిని తీర్చారని చెప్పారు.తెలంగాణ బిల్లు పార్లమెంటులో పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన నాయకుడు నామ అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు .నిధులు, ప్రాజెక్టులు ఇతర సమస్యలపై పార్లమెంట్ సాక్షిగా ఎన్నోసార్లు తన గళాన్ని వినిపించారని తెలిపారు. తెలంగాణ హక్కులు కాపాడాలంటే నామ లాంటి నాయకుడు పార్లమెంటులో ఉండాలని చెప్పారు.అత్యధిక హాజరు శాతం ఉన్న ఎంపీగా నామ గుర్తింపు పొందటం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని అన్నారు. గత 30 ఏళ్లుగా మీలో ఒకడిగా ఉంటూ మీతో కలిసి ఉండే నామ కావాలా ఎక్కడో ఉన్న తెచ్చుకున్న గడీల దొర కావాలో తేల్చుకోవాలని చెప్పారు .రైతు బిడ్డ కావాలో గడీల దొరకావాలో పల్లె ప్రజలు నిర్ణయించుకొని నామాకు ఓటేయాలని పిలుపునిచ్చారు . రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు తెలంగాణ బాహుబలిని అన్నారు. నామ లాంటి నాయకుడు పార్లమెంట్ లోనే ఉండాలని తెలిపారు .రైతు బిడ్డ కావడం వల్లనే రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై కొట్లాడి వాటిని వెనక్కు తీసుకునేలా చేశారని గుర్తు చేశారు .నామ రెండు లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు.కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సీరియస్ గా పని చేయకపోవడం, మరికొన్ని కారణాల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని తెలిపారు. ఈ సారి అలా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త సీరియస్ గా దృష్టి పెట్టి ఇంటింటికి తిరిగి నామ విజయానికి కృషి చేయాలని కోరారు .నామా ను గెలిపిస్తేనే మరింత బలంగా ఉండ గలుగుతాం అని తెలిపారు .ఇప్పుడు ఏర్పడిన దోషం పోవాలంటే నామను గెలిపించడం ద్వారానే అది సాధ్యం అవుతుందని అన్నారు. ఏ ఊరు కా ఊరు ఖచ్చితంగా ఇంటికి వెళ్లి పని చేసి , జరిగిన నష్టం పూడ్చాలని పేర్కొన్నారు.వేముల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల ఎంపిపి బాణోత్ శ్రీనివాస్ నాయక్ , బెల్లం వేణుగోపాల్, మండల పార్టీ కార్యదర్శి , ఆసీఫ్ పాషా, బజ్జూరి రామిరెడ్డి, చంద్రారెడ్డి, చాట్ల పరుశు రాం, మల్లీడు వెంకన్న, వడ్త్యా రామచంద్రనాయక్, ఉన్నం బ్రహ్మయ్య, కాసాని సైదులు, బాలకృష్ణ వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 24 రఘునాథపాలెం మండలం చెరువుకొమ్ము తండాలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతరను ఆలయ పూజారి శ్రీ బాధవత్ ధర్మ సద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జాతరలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడానికి మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగందర్, కార్పొరేటర్ మలీదు జగన్, బానోత్ జంపా, బానోత్ తార బాయి, బానోత్ భీమా నాయక్, బానోత్ కోటేష్ మరియు చెరువు కొమ్ము తండా గ్రామ నాయకులు, రఘునాథపాలెం మండల నాయకులు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాధనంను దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్‌ను నమ్మొద్దు

**సూర్య మేజర్ న్యూస్**



విలేకరుల సమావేశంలో రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్.రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించి,ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్ అన్నారు.ఖమ్మం నగరంలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంజీరాల మాట్లాడారు.కాంగ్రెస్ అధిష్టానం సమిష్టి నిర్ణయం మేరకుఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రామసహాయం రఘు రాం ను ఎంపిక చేయడం పట్ల జంజీరాల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 17 కు 17 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకోబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్రమోడీ పాలనలో ప్రతి కుటుంబంపై 250 శాతం నెలవారీ కుటుంబ వ్యయాలు పెరిగాయని ఆర్థిక గణాంకాలు చెబుతున్నామని తెలిపారు.ఇండియా కూటమితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే,50 శాతం రిజర్వేషన్ తో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు.బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపాయని జంజీరాల ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 5 సూత్రాలను విధిగా పాటిస్తోందన్నారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘు రాం రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందే కృష్ణమూర్తి ఉన్నారు.ల

# ఉపాధి హామీ చట్టం పనులు 200 రోజులు కల్పించాలి, రోజు కూలీ 600ఇవ్వాలి

## -కంకణాల అర్జున రావు డిమాండ్

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ఋ**



అఖిలభారత ప్రగతిశీల కిసాన్ మజ్దూర్ సంఘం (ఎఐపికెఎం ఎస్ )మండల కమిటీ ఆధ్వర్యంలో ఏ ఐ పి కె ఎం ఎస్ బుధవారం కొండకొడిమ గ్రామం లో పనిప్రదేశంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులను పరిశీంచారు.అనంతరం వైరా మండల అభివృద్ధి అధికారికి ప్రతినిధి బృందం వినతి పత్రం ఇచ్చారు.కూలీలనుద్దేశించిసంఘం రాష్ట్ర నాయకులు కె అర్జున్ రావు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం పనులు 200రోజులుగ్రామాల్లో కల్పించాలనీ,రోజు కూలి రూ 600లు ఇవ్వాలనీ , మీటర్ల కోలతను పెట్టడం వల్ల కార్మికులకు తక్కువ వేతనం వచ్చి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవికాలంలో మెడికల్ కిట్టు, టెంటు, వాటర్, పనిముట్లు కార్మికులకు సప్లై చేయాలన్న డిమాండ్ చేశారు. సంఘ%శీ% వైరా డివిజన్ కార్యదర్శి కొల్లి నాగేశ్వరావు, పి ఓ డబ్ల్యూ డివిజన్ కార్యదర్శి మోదుగు లాలమ్మ,వైరామండల నాయకులు తెల్లూరి వెంకటేశ్వర్లు,దొంతేబోయిన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.